# ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శనివారం 27 జులై 2024 , పేజీలు 08


దేశ రక్షణే ఊపిరిగా

## పోరాడుతున్న సైనికులు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,జులై26, సూర్య మేజర్ న్యూస్ :**

దేశ రక్షణే ఊపిరిగా తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న సైనికులు చేస్తున్న త్యాగం మరువలేనిదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేడుకలకుఎ.సి.పి.ప్రకాష్,సి.ఐ.బన్సీలాల్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్రమంగా దేశంలోకి చొరబడిన వారితో ఆర్మీ అధికారులు, సైనికులు వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగం చేశారని, కార్గిల్ ఘటన ప్రతి భారతీయుడిలో చెరగని ముద్ర వేసిందని అన్నారు. కార్గిల్ భూభాగంలోకి 1999 మే నెలలో ఉగ్రవాదులు చొరబడగా దాదాపు రెండున్నర నెలల పాటు అలుపెరుగని పోరాటం చేసి జూలై 26, 1999న కార్గిల్కు విముక్తి కల్పించారని, ఈ పోరాటంలో ఎందరో ఆర్మీ అధికారులు, సైనికులు దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా తాగ్యం చేశారని, వీరి త్యాగాలు ఎన్నటికీ చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై

## ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

జిల్లాలోని మండలాల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను పరీక్షించి పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, నివేదిక ఆధారంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంవత్సరంలో ఆలస్యంగా చేరిన విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అందించే భోజనం, త్రాగునీటి సరఫరా, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు సరిపడా గదులు ఉన్నాయని, రూఫ్ లీకేజీ ఉన్న గదులలో విద్యార్థులకు తరగతులు నిర్వహించరాదని, మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా పాఠశాలలకు నిరంతర త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిగితా.. 7లో

# నిధులు "ఆవిరి" పాలు

**- ఆశ్రమ పాఠశాలల్లో ఆవిరి యంత్రాల పనితీరు అంతంతే - నిధులు లేక నీరుగారిన ప్రభుత్వ ఆలోచన**



**తిర్యాని 26జులై,సూర్య మేజర్ న్యూస్:**

తిర్యాణి మండలంలోని ఆశ్రమ పాఠశాలలోనీ విద్యార్థులకు, నాణ్యమైన భోజనంతోపాటు, త్వరగా అన్ని రకాల వంటను ఒకేసారి పూర్తి చేసే విధంగా, 2017 సంవత్సరంలో అప్పుడున్న ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలకు ఆవిరి యంత్రాలను మంజూరు చేసింది. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందికి ఆవిరి యంత్రాలో వంటలు తయారు చేసే ప్రక్రియకు సంబంధించి ఒక్కరోజు శిక్షణను కూడా అందించింది. శిక్షణను పూర్తి చేసుకున్న సిబ్బంది కొన్ని పాఠశాలలో వీటిని ఉపయోగంలోకితేగా మరికొన్ని పాఠశాలలో నిరుపయోగంగా మారి శిధిలావస్థకు చేరుకున్నాయి.

### ఆవిరి యంత్రాలపై వంట చేయడం సాహసమే

ఆవిరి యంత్రాలపై విద్యార్థులకు భోజనాలను తయారు చేయడం సాహసమే అంటూ సిబ్బంది పేర్కొంన్నారు. ఎక్కువ మొత్తంలో గ్యాస్ వినియోగించుకొని తక్కువ వంటకాలు తయారవుతాయని తెలిపారు. వంట చేస్తున్నప్పుడు ఆవిరి యంత్రాల ఉన్న పైకప్పు బిగుసుకుపోయి ఉంటుందని. ఒక్కొక్కసారి అది పేలిపోయే అవకాశం ఉందని. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగాయని సిబ్బంది భయపడుతున్నారని తెలిపారు.

### వాడుకలోకి తీసుకువస్తాం డి.డి.రమాదేవి



జిల్లాలో 46 ఆశ్రమ పాఠశాలలు ఉండగా 40 ఆశ్రమ పాఠశాలలో ఆవిరి యంత్రాలను అమర్చడం జరిగిందని కొన్ని పాఠశాలలో వినియోగించినప్పటికీ యంత్రాలు చెడిపోయాయని తెలిపారు. వాటిఅన్నిటిని మరమ్మత్తుల కోసం పంపించామని పేర్కొన్నారు. మరికొన్ని పాఠశాలలో సిబ్బందికి సరైన అవగాహన లేక వాడుకంలోకి తీసుకు రాలేదని తెలిపారు. త్వరలోనే సిబ్బందికి సరైన శిక్షణ అందించి ఆవిరి యంత్రాలను వినియోగంలోకి తీసుకువస్తామని ఆమె తెలిపారు..

### సిబ్బందికి శిక్షణ అందించి వాడకంలోకి తీసుకువస్తే బాగుంటుంది ఆశ్రమ పాఠశాలలా ప్రధాన ఉపాధ్యాయులు

ఆవిరి యంత్రాల పనితీరుపై సిబ్బందికి సరైన శిక్షణ అందించి వాడకంలోకి తీసుకువస్తే బాగుంటుందని ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మండలంలోని దాదాపు పాఠశాలలో ఉన్నాయని, ఒకేసారి అన్ని వంటకాలు వండే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు.

## పట్టణ ప్రజలకు సైబర్ నేరాల మీద అవగాహనా కార్యక్రమం

**రామకృష్ణాపూర్, జులై 26, సూర్య మేజర్ న్యూస్.**

ప్రస్తుతం ప్రతి ఒక్కరు స్మార్ట్ ఫోన్లు ఎక్కువగా వాడుతూ టెక్నాలజీనీ సరైన మార్గంలో కొత్త కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఉత్సహంతో చాలా మంది ప్రజలు సైబర్ నేరగాలవచ్చులో పడుతున్నారని రామకృష్ణాపూర్ రెండవ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక సూపర్ బజార్ ఏరియాలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న క్రమంలో వారు మాట్లాడుతూ కొన్ని మోసపూరితమైన ఆప్స్ లను మోసగాళ్లు పంపుతున్న వెబ్ అడ్రస్, లింక్స్ లను ఓపెన్ చేయడం వలన వారి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లి అనేక విధాలుగా వారి బ్యాంకు ఖాతాల్లోని డబ్బులు మాయం ఔతున్నాయనీ, కావున ఎవరు కూడ మోసపూరితమైన లింక్స్, వెబ్ సైట్ లను నమ్మి మోసపోవద్దనీ, ఓటిపి సమాచారం ఎవరికీ చెప్పవద్దని అన్నారు. ఒకవేళ ఎవరైనా అలాంటి మోసానికి గురి అయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930 నెంబర్ కూడా కాల్ చేయాలి అనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, అంకయ్య, బ్లూ కోల్ట్ సిబ్బంది కానిస్టేబుల్ సునీల్,సమ్మయ్య, పట్టణ ప్రజలు సుమారు 60 మంది పాల్గొన్నారు.



## మండల స్థాయి ఆర్పిలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ...డిఈవో రవీందర్ రెడ్డి

నిర్మల్ జూలై 26, సూర్య మేజర్ న్యూస్

శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి గవర్నమెంట్ హై స్కూల్ కస్బాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ 2024 నేషనల్ అచీవ్మెంట్ సర్వే ఫలితాల్లో రాష్ట్ర స్థానం మెరుగుపరచుకోవడం కొరకు ముందస్తుగా ఈ సంవత్సరం శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అభ్యసన ఫలితాలు సాధించుటకు తరగతి గదిలో ఉపాధ్యాయుల యొక్క బోధన పద్ధతులపైనే ఆధారపడుతుందని ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీజీ పద్మ జి సి ఓ సలోమికరణ ,ఎంఈవో శంకర్, ఎఎంఒ నరసయ్య డిఎస్ఓ వినోద్ కుమార్ ,కోర్స్ ఇంచార్జి పరమేశ్వర్, విజయ్ కుమార్ స్థానిక పాఠశాల హెచ్ఎంలు, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.



సూర్య
శనివారం 27 జులై 2024

ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో

# డాక్టర్ల కృషి అభినందనీయం




**శ్రీరాంపూర్, జులై 26, సూర్య మేజర్ న్యూస్:**

ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ లో డాక్టర్ల కృషి అభినందనీయం అని ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి శుక్రవారం సిసిసి లోని గెస్ట్ హౌస్ లో వృత్తిపరమైన ఆరోగ్య సమస్యలు, భవిష్యత్తు ప్రణాళికల గురించి, జరిగిన సదస్సులో అన్నారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా డీఎంఎస్ మెడికల్ జర్జ్ జాన్, జనరల్ మేనేజర్ కార్పొరేట్ సేఫ్టీ గురువయ్య, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత హాజరైనారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులు వారి ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల పైన కులంకషంగా చర్చించడం చాలా సంతోషకరమైన విషయమని, అలాగే భవిష్యత్తులో వృత్తి పర వ్యాధులు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను కూలంకషంగా చర్చించడం జరిగిందని అన్నారు.
అనంతరం డిఎంఎస్ మెడికల్ జార్జి జాన్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో డాక్టర్లు చేస్తున్న కృషి అభినందించదగిన విషయమని, అలాగే సింగరేణి హాస్పటల్ మేనేజ్మెంట్ సిస్టంను తీసుకురావడం చాలా అభినందించదగిన విషయమని భవిష్యత్తులో వృత్తి పర ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రణాళికలు రచించాలని సూచించారు. ఇటువంటి అవగాహన సదస్సులను సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి జనరల్ మేనేజర్ రవి ప్రసాద్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘు కుమార్, కొత్తగూడెం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ తివారి, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ టీ శ్రీనివాస్, ఏసీమోఓ లు డాక్టర్ పద్మజ,డాక్టర్ ఉష, డి వై సీఎంఓ శ్రీరాంపూర్ ఏరియా డాక్టర్ పి రమేష్ బాబు, డీజిఎం పర్సనల్ పి అరవింద రావు,ఇన్చార్జి క్వాలిటీ వేంకటేశ్వర రెడ్డి, అన్ని ఏరియాల వైద్య అధికారులు, అన్ని ఏరియా రక్షణాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక అంశాలపై

# అవగాహన కలిగి ఉండాలి

## - సిర్పూర్ (టి) ఎస్సై డి కొండ రమేష్ కళాబృందం ద్వారా విద్యార్తులకు అవగాహన

**సిర్పూర్ (టి) జూలై 26,సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు సామాజిక అంశాలతో పాటు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సిర్పూర్ (టి) ఎస్ఐ డి కొండా రమేష్ అన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు,పర్యవేక్షణలో సిర్పూర్ (టి) పోలీస్ స్టేషన్



పరిధిలోని ఆశ్రమ హై స్కూలులో పోలీస్ కళాబృందం వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్,గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఎస్ఐ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు



విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని,తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని,గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ రమేష్ మరియు పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు రాంచెందేర్ తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానా తప్పదు



**శ్రీరాంపూర్, జులై 26, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ పోలీసు స్టేషను బస్టాండ్ ఏరియాలో శుక్రవారం పోలీసులు వాహన తనిఖీలు చేసి రాంగ్ నెంబర్ ప్లేట్,మైనర్ డ్రైవింగ్,రాష్ డ్రైవింగ్, గురించి అవగాహన కార్యక్రమం, చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ పోలీసులు మాట్లాడుతూ,వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరి అని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానా తప్పదు అని అన్నారు.నెంబర్ ప్లేట్ కనబడే విధంగా అమర్చుకోవాలని, అలాగే వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టి నంబర్ ప్లేట్ సరిగ్గా లేని వాహనాలను పోలీసు స్టేషన్ కి తరలించి వాహన యజమానులకు డాక్యుమెంట్స్,నెంబర్ ప్లాట్స్ సరిగా అమర్చుకోమని తెలుపడం జరిగింది అని అన్నారు. అలాగే ద్విచక్ర, ఆటో, నాలుగు చక్రాల వాహనాలతో పాటు భారీ వాహనాల కైనా తప్పనిసరిగా నంబర్ ప్లేట్ కనబడే విధంగా అమర్చుకోవాలని లేని యెడల పోలీసు శాఖ తరపున నిర్వహించే తనిఖీ సమయములో పట్టుబడితే అట్టి వాహనానికి జరిమానా విధించడం జరుగుతుందన్నారు.

# వేదం పాఠశాలలో బోనాలపండగ జాతర



**బోథ్, జులై 26,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మడలం కేంద్రంలోని స్థానిక వేదం పాఠశాలలో బోనాల ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పిల్లలకు మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కొరకు పెద్ద ఎత్తున బోనాల పండుగను పాఠశాలల నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల సంతోష్ తెలిపారు. ఇందులో భాగంగా పిల్లలు బోనాలు ఎత్తి అమ్మవారిని పూజించారు, విద్యార్థులు అమ్మవారి, పోతరాజు పులుల వేషధారణలు ధరించి ఆటపాటలలో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మన పండగలు, సంప్రదాయాల గురించి పిల్లలకి వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల సంతోష్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ విజ్ఞాన్ మోడల్ స్కూల్లో

# ఘనంగా "కార్గిల్ విజయ్ దివాస్"కార్యక్రమం

**దిలావార్పూర్,జూలై 26,సూర్య మేజర్ న్యూస్**

దిలావర్పూర్ మండలం గుండంపల్లి గ్రామంలోని శ్రీ విజ్ఞాన్ మోడల్ స్కూల్ లో "కార్గిల్ విజయ్ ది"కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర సైనికులకు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రావణ్,ప్రిన్సిపాల్ఉమామహేశ్వరి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మైనారిటీ గురుకుల పాఠశాలను

# తనిఖీ చేసిన నోడల్ అధికారి,వైద్యాధికారులు

**భైంసా,జూలై 26,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలను శుక్రవారం నోడల్ అధికారి రాంచందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని పలు రికార్డులు,విద్యార్థుల వసతి గదులు,వంటగది,డార్మిటరీ లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఇద్రిష్ గౌరి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మతిన్ లు సైతం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వేడిగా ఉండే ఆహారపదార్థాలను అందించాలని అన్నారు. వర్షాకాలంలో కలరా,డెంగ్యూ, టైఫాయిడ్,జిగట విరేచనాలు,మలేరియా వంటి వ్యాధులు అతివేగంగా ప్రబలే అవకాశమున్నందున ఈగలు,దోమల నివారణకు తగు జాగ్రత్తలను తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. వీరితో పాటుగా సిహెచ్ఓ గిరిబాబు,హెచ్ సి ఓ కన్నయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఏ జబ్బర్,వైస్ ప్రిన్సిపాల్ గంధం సాయినాథ్,వార్డెన్ ఏజాజ్, నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి,తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## -అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ

**వాంకిడి, జులై 26,సూర్య మేజర్ న్యూస్,**

వాతావరణంలో మార్పుల కారణంగా వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువ ఉన్నందున ఆశ్రమ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు పాలనాధికారి దీపక్ 3 సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను మండల ప్రభుత్వ ఆసుపత్రిని డిఎమ్ హెచ్ఐవో తుకారాంతో కలిసి సందర్శించారు. పాఠశాల ఆవరణలో, పరిసరాల్లో నిత్యం పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని అన్నారు. విద్యార్థులు అనారోగ్యాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల ముందు మురికి కాలు అద్వానంగా ఉండటంపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు నీరు సరిసరాల్లో నిలా ఉండకుండ చూడాలన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషెంట్, పేషెంట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న రోగులతో మల్లట్లాడి నాణ్యతతో కూడిన వైద్యం అందిస్తున్నారా? లేదా అని ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతీ ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని, మందుల కొరత లేకుండా చూసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ రియాజ్ ఆలీ, ఎంపిడివో నస్రుల్ల ఖాన్, ఎంపివో ఖాజా అజిజుద్దీన్, వైద్యుడు వినయ్ ఉప్రే ఏ పి వో శ్రావణ్ కుమార్, తదితరులు ఉన్నారు.



## బాలలు పనిలో ఉంటే చర్యలు తప్పవు



**బెజ్జూర్,జూలై 26,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఎస్ఐ రాజయ్య అధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఇద్దరు బాల కార్మికులను గుర్తించినట్లు తెలిపారు.అనంతరం పిల్లలకు,వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.రెండవసారి పట్టుబడినట్లయితే వారి తల్లిదండ్రులకు,పనిలో పెట్టుకున్న వారికి జరిమానా విధించడంతోపాటు శిక్ష తప్పదని అన్నారు.18 సంవత్సరాలు నిండని వారిని పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.బాడి ఈడు పిల్లలను బడికి పంపాలని అన్నారు.ఆయనతో పాటు బాలల సంరక్షణ విభాగం స్రవంతి,శేఖర్,రవళి,పీసీలు తిరుపతమ్మ,రూప్ సింగ్ ఉన్నారు.

## ఆల్ ద బెస్ట్ ఇండియా



**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 జూలై సూర్య మేజర్ న్యూస్**

2024 జులై 26 నుండి పారిస్ లో జరగనున్న ఒలంపిక్స్‌కి భారతదేశం నుంచి 117 క్రీడాకారులు పాల్గొననున్నారు.వీరికి మద్దతుగా స్థానిక గిరిజన క్రీడ పాఠశాల విద్యార్థినిలు ఇండియన్ ఫ్లాగ్స్ తో చీర్ ఫర్ ఇండియా నినాదంతో అల్ ది బెస్ట్ విషెస్ చెప్పి క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి మాట్లాడుతూ ముందు భవిష్యత్తులో గిరిజన క్రీడా పాఠశాల విద్యార్థినిలు కూడా ఒలంపిక్ లో పాల్గొని సత్తా చాటాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏసిఎంఓ ఉద్ధవ్,ఏటీడిఓ క్షేత్రయ్య, జిసిడిఓ శకుంతల,క్రీడల అధికారి బండ మీనా రెడ్డి, సీనియర్ ప్రధాన ఉపాధ్యయుడు సుధాకర్, క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ కృష్ణారావు,క్రీడా పాఠశాల కోచ్ విద్యాసాగర్ మరియు క్రీడ పాఠశాల విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

### కష్టాల్లో ఉన్న గ్రామస్తులకు

## పోలీసుల సహాయం

**బెజ్జూర్,జూలై 26,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని ప్రాణహిత వరద ముంపు గ్రామాలైన తలాయి,తిక్కపల్లి,భీమారం గ్రామాల ప్రజలకు శుక్రవారం 'పోలీసులు మీకోసం' కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ విక్రమ్ కూరగాయలను పంపిణీ చేశారు.ప్రాణహిత నదికి వరదలు వచ్చి ఆయా గ్రామాల ప్రజలు ఎటు వెళ్లలేని స్థితిలో ఉన్నందున ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ ఆయా గ్రామాల ప్రజలకు సహాయం చేశారు.ఈ సందర్భంగా ఎలాంటి సమస్యలున్నా తెలియజేయాలన్నారు.సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మోహన్ నాయక్,సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికైన నూతన గ్రామ అభివృద్ధి కమిటీ



**కడెం,జూలై 26, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో నూతనంగా గ్రామ అభివృద్ధి కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఇందులో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా మాదాస్ రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా గాండ్ల శ్రీనివాస్, కోశాధికారిగా కుమ్మరి రంజిత్, సభ్యులుగా కసుల భూమన్న,బొమ్మిడి తిరుపతి,నేదూరి శ్రీనివాస్ లు ఎన్నిక కావడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిలో వి.డి.సి కమిటీ వారు భాగ్యసాములై గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామ ప్రజలు కోరారు.

### పరిసరాలను ఎప్పుడూ

## పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**శ్రీరాంపూర్, జులై 26, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపాలిటీలో పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమము ను మున్సిపాలిటీ కమిషనర్ సతీష్, చైర్మన్ సూరిమిల్ల వేణు, మున్సిపాలిటీలోని 25వ వార్డులో స్థానిక కౌన్సిలర్లతో కలిసి కార్యక్రమమును నిర్వహించినారు. ఈ సందర్భంగా కమిషనర్ సతీష్, చైర్మన్ వేణు మాట్లాడుతూ మున్సిపాలిటీలో డెంగ్యూ చికెన్ గున్య,కలరా,మలేరియా,దోమల నివారణకు,అవి వృద్ధి చెందకుండా ఉండడానికి,ఈ ఫ్రైడే డ్రై డే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ఇంటి పరిసరాలలో పగిలిన కుండలు, డబ్బాలు, కొబ్బరి బొండాలు, కూలర్స్,టైర్స్,పాత ప్లాస్టిక్ సామాన్లు, డ్రమ్ములు, మొదలగు వాటిలో నీరు నిలువకుండా చూడాలని,ప్రతి శుక్రవారం విద్యార్థులు వ్యాపారస్తులు అందరూ చుట్టూ ఉన్న పరిసరాలలో నీరు నిలవకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కార్గిల్ విజయ్ దివస్‌కు 25 సంవత్సరాలు పూర్తి

**బోథ్ జులై 26,సూర్య మేజర్ న్యూస్**

కార్గిల్ విజయ్ దివస్ 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై సాధించిన విజయాన్ని స్మరించుకోవడానికి భారతదేశం ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటుంది. భారత సాయుధ బలగాల ధైర్యసాహసాలకు, ధైర్యానికి,త్యాగాలకు నివాళులర్పిస్తుంది. అయితే. ఈ కార్గిల్ విజయ్ దివస్ 2024 ప్రత్యేకమైనది.ఎందుకంటే ఈ ఏడాది మనం




జరుపుకునే విజయ్ దివాస్ 25 సంవత్సరాలు గడిచింది. ఈ సందర్భంగా మన దేశ గౌరవం కోసం పోరాడిన వీరులకు ఈ జాతి ఘనంగా నివాళులుఅర్పించింది.

### ఆపరేషన్ విజయ్...

జమ్మూ, కాశ్మీర్‌లోని కార్గిల్ జిల్లాలో భారత నియంత్రణలో ఉన్న భూభాగంలోకి పాకిస్తానీ దళాల చొరబాటుతో అప్రమత్తం అయ్యి శత్రు దళాల దాడికి ప్రతీకారంగా, చొరబాటుదారులను వెనక్కి నెట్టి, వ్యూహాత్మక స్థానాలను తిరిగి పొందేందుకు భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్ ' ప్రారంభించింది. దాదాపు 3 నెలల యుద్ధం తర్వాత జూలై 26, 1999 నాటికి భారత బలగాలు కార్గిల్ సెక్టార్ నుండి చొరబాటుదారులను విజయవంతంగా తరిమికొట్టాయి. అప్పటి నుండి మన సైనికుల త్యాగాలను పురస్కరించుకుని భారతదేశం ఈ కార్యక్రమాన్ని 'కార్గిల్ విజయ్ దివస్'గా జరుపుకుంటోంది.

### బోథ్ లోకార్గిల్ విజయ్ దివాస్ ...

బోథ్ మండలంలోని నాగభూషణం పాఠశాలలో కార్గిల్ విజయ్ దివాస్ ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఆర్మీలో దేశం కోసం సేవ చేసి రిటైర్డ్ అయినటువంటి తడక పోశెట్టి ని, మల్లెపూల మహేందర్ ని మోర నవీన్ రెడ్డి ని సన్మానించడం జరిగింది. విద్యార్థులు దేశం భక్తికి సంబందించిన ఉపన్యాసాలు నృత్యాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదోనపాధ్యాయులు కిషోర్ కుమార్,ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా 25వ కార్గిల్ విజయ్ దివస్



**మంచిర్యాల టౌన్, జులై 27,సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట ఆవరణలో 25వ కార్గిల్ విజయోత్సవ దివాసును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ మాట్లాడుతూ దేశ రక్షణకై అహర్నిశలు శ్రమిస్తున్న దేశ రక్షకులకు వీర జవానులకు ఈ సందర్భంగా సెల్యూట్ చేశారు,ఎందరో వీర సైనికుల ప్రాణాల త్యాగాల ఫలితంగానే కార్గిల్ పోరు విజయవంతం అయిందని,దేశ రక్షణ ఊపిరిగా జీవిస్తున్న భారతదేశ సైనికులు జోహార్లు తెలిపారు. భారత దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధములో విరోచితంగా పోరాడి వీర మరణం పొందిన అమర జవానులకు వినమ్రంగ శ్రద్ధాంజలి ఘటించారు. కార్గిల్ విజయోత్సవ సందర్భంగా మాజీ సైనికుడు ఎస్ ఎన్ అలీ ని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని,సెక్రటరీ పుప్పి రెడ్డి రామ్ రెడ్డి, సభ్యులు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

**బోథ్లో..**
స్థానిక బోథ్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీషు మీడియం స్కూల్ లో కార్గిల్ విజయ్ దివాస్ ను నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో న్యాయవాది పంద్రం శంకర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ రాజేంద్ర గౌడ్, విద్యార్థులు పాల్గొని ప్రాణాలను త్యాగం చేసిన వీర సైనికులకు క్యాండిల్స్ వెలిగించి , నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ రాజేంద్ర గౌడ్ ఈ రోజును 1999 కార్గిల్ లో పాకిస్థాన్ పై భారత్ విజయానికి జ్ఞాపకార్థంగా,దేశానికి ప్రాణాలను త్యాగం చేసిన సైనికులకు నివాళులు అర్పించే రోజుగా జరుపుకొంటారని తెలియజేశారు. ఈ యుద్ధంలో 527 సైనికులను భారత్ కోల్పోయిందని తెలియజేశారు. ఈ యుద్ధంలో ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికుల వీర గాధల నుండి రాబోయే భవిష్యత్తు తరం దేశ భక్తి, కర్తవ్యభావం,అంకితభావం నేర్చుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమములో ప్రముఖ న్యాయవాది పంద్రం శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**భైంసాలో..**
25వ "కార్గిల్ విజయ్ దివాస్"ను పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చుచుంద్ లో అమర జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ మాట్లాడుతూ పాకిస్తాన్ చేసిన కుటిల యత్నాన్ని అడ్డుకొని విరోచితంగా పోరాడి ప్రాణాలు పోగొట్టుకున్న జవాన్ల త్యాగ ఫలితమే కార్గిల్ విజయ్ దివాస్ అని అన్నారు. అలాగే ఆ సమయంలో భారత జవాన్లు చూపిన ధైర్యము,సాహసము,దేశభక్తి,త్యాగాలను భారత దేశ ప్రజలు ఎప్పటికీ మరువరని విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రాథమిక స్థాయి నుంచి దేశభక్తి అలవర్చుకోవాలని అన్నారు. ఇందులో ఉపాధ్యాయులు గణపతి,పండరి,జి.రాజేశ్వర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా "వనమహోత్సవ" కార్యక్రమం

**భైంసా,జులై 26,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని సుభద్ర నిలయం పులేనగర్ శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వనమహోత్సవ(అమ్మ పేరుతో ఒక మొక్క)సప్తాహ వేడుకల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భైంసా పట్టణ సీఐ రాజారెడ్డి పాల్గొని వారి అమ్మ గారి పేరుతో ఒక మొక్కను నాటి చిన్నారులకు చెట్ల యొక్క ప్రాధాన్యతను వివరించారు. అలాగే బిజెపిఏం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాజిరావు పాల్గొని మొక్కను నాటడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రబంధకారిని సభ్యులు,ఆచార్యులు,విద్యార్థులు కూడా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడటానికి తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు రమేష్ మాశెట్టివార్,సమితి సభ్యులు ఎర్రావార్ బాలాజీ,నాగమణి లింగన్న,చందులాల్,చోండి రాజేశ్వర్,పాఠశాల ప్రధానాచార్యులు బి.దేవేందర్,అకాడమిక్ ఇంచార్జి ఎస్. పోతన్న,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.





## అలుగు పారింది - ఊరు మురిసింది



**బోథ్, జులై 26,సూర్య మేజర్ న్యూస్**
బోథ్ మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో బోథ్ ప్రాజెక్టు నిండు కుండాగా మారి మత్తడి పొంగి పోర్లింది. దీంతో వరదలో చేపలు కొట్టుకు రావడం వల్ల ప్రజలు ప్రాజెక్టు వద్దకు చేరి చేపల వేటలో పడ్డారు. దీంతో బోథ్ ప్రాజెక్టు ప్రాంత ప్రజలతో నిండిపోయింది

### మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



**ఇంద్రవెల్లి,జులై 26,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎంపీడీఓ భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో గ్రామస్థులతో కలసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ జాదవ్ శ్రీనివాస్,టీఏ విట్టల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

### వనదేవతలకూ ఆదివాసీల పూజలు

**ఇంద్రవెల్లి,జులై 26,సూర్య మేజర్ న్యూస్ :**
మండలంలోని డొంగర్గా వ్ గ్రామంలో ఆదివాసి గిరిజనులు గౌసాత్ పూజలను శుక్రవారం నిర్వహించారు. ఊరు బయట గ్రామస్తులందరు వెళ్లి వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలో పాడి పంటలు మంచిగా పండాలన్ని సుఖ సంతోషాలతో అందరూ ఉండాలని వనదేవతను వేడుకొన్నారు. అనంతరం ప్రత్యేక వంటకాలతో తయారుచేసిన ఆహారాన్ని వనాదేవతలకు నైవేద్యాలుగా సమర్పించి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెందూర్ బాదు పటేల్ అర్క సెద్మరావ్, పెందూర్ లింబరావ్, బందు తదితరులు పాల్గొన్నారు.



## స్లేట్ హైస్కూల్లో కార్గిల్ విజయ్ దివస్ డే



**జన్నారం, జులై 26,సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం మండల కేంద్రంలో గల స్లేట్ హైస్కూల్లో శుక్రవారం కార్గిల్ విజయ్ దివాస్ డే ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి స్లేట్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్మీ జవాన్ ఎస్.కె మజాహర్ శాలువాతో సన్మానించారు. కార్గిల్ యుద్ధంలో ఎంతోమంది ఆర్మీ జవాన్లు మృతి చెందారని వారిని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని ఏనుగు శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షరీన్, డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బావిలో పడిన నక్కను
## రక్షించిన అటవీ అధికారులు

**జన్నారం, జులై 26,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రమాదవశాత్తు బావిలో పడిన నక్కను అటవీ అధికారులు గ్రామస్తులు కలిసి బయటకు తీసి రక్షించారు. జన్నారం అటవీ డివిజన్ పరిధిలో గల ఇంధనపల్లి రేంజ్ లోని బంగారు తండా సమీపంలో గల వాగు వద్ద ఉన్న వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు శుక్రవారం తెల్లవారుజామున నక్కపడి నీటిలో తేలుతూ ఉండటానికి గమనించిన సమీప గ్రామస్తులు వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. స్పందించిన ఇంధన్ పెల్లి రేంజ్ ఆఫీసర్ హఫీజ్ ఉద్దీన్, స్థానిక సెక్షన్ ఆఫీసర్ కృష్ణారావు, బీట్ ఆఫీసర్ రాజేశ్వర్లకు సమాచారం ఇచ్చి సురక్షితంగా నక్కను బయటకు తీసి అడవిలో వదిలిపెట్టాలని కోరడంతో గ్రామస్తులు సహాయంతో నక్కను బయటకు తీసి అడవిలో వదిలిపెట్టారు. దాంతో అటవీ సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.



## తెలంగాణ విద్యార్థి పరిషత్ గోడ ప్రతుల ఆవిష్కరణ



**బోథ్, జులై 26,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ విద్యార్థి పరిషత్ ఏర్పడి జులై 30 కి 12 వసంతాలు పూర్తి అవుతాయాని, ఈ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శు క్రవారం బోథ్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ విద్యార్థి బోథ్ నియోజకవర్గ కన్వీనర్ గొర్ల నరేందర్ యాదవ్,బోథ్ కో కన్వీనర్ ఉలెంగ్గల సతీష్ గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధనే లక్ష్యంగా ఏర్పడ్డ టీజీవీపీ అనాతి కాలంలోనే తెలంగాణలో నే ప్రశ్నించే గొంతుకగా పేరు సంపాదించిందని,తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఏ కైక జెండాగా పనిచేస్తుందని, టీజీవిపి పోరాట ఫలితంగానే విద్యార్థుల చాలా సమస్యలు పరిష్కరించబడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్,హాస్టల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యారంగ సమస్యల పైన పోరాటం చేస్తూనే ఉంటాం ప్రభుత్వం ఏదైనా సరే విద్యార్థుల పక్షాన పోరాటం చేయడమే మా విధి అని అన్నారు. ఈకార్యక్రమంలో వంశీ. రాజు. కృష్ణ. రాము. అజయ్. శీను.. విజయ్ తదితర టీజీవి పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ సాయి వైన్స్‌లో చోరీ



**బజార్ హత్నూర్, జులై 26,సూర్య మేజర్ న్యూస్**

బజార్ హత్నూర్ మండల పరిధిలోని గిర్నూర్‌లో ఉన్న శ్రీ లక్ష్మీ సాయి వైన్స్‌లో గురువారం రోజు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి దొంగతనంకు పాల్పడ్డ సంఘటన చోటు చేసుకొంది.వివరాల్లోకి వెళితే గిర్నూర్ గ్రామానికి కిలోమీటరు దూరంలో ఉన్న శ్రీ లక్ష్మీ సాయి వైన్స్ ఉంది.వైన్స్ సిబ్బంది ప్రతి రోజు లాగే రాత్రి తొమ్మిది గంటలకు వైన్స్ బంద్ చేసి వారి ఇళ్లకువెళ్ళిపోయారు.మరుసటి రోజు శుక్రవారం ఉదయం పూట అటుగా వెళ్తున్న వ్యక్తులు వైన్ షాప్ సగం తెరిచి ఉన్న విషయాన్ని గమనించారు. ఆ వెంటనే బజార్ హత్నూర్ పోలీసులకు సమాచారం అందించారు.స్టేషన్ ఎస్.ఐ నరేష్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు.ఈ విషయం బోథ్ సిఐ రమేష్‌కి కూడసమాచారం ఇవ్వడంతోఆయన సంఘటన స్థలానికి చేరుకొని పంచనామానిర్వహించారు.దొంగలు ముందుగా పథకం ప్రకారం సీసీ కెమెరాలు ధ్వంసం చేసి చోరికి పాల్పడ్డట్లు తెలుస్తోందని పోలీసులు అన్నారు.వెంటనే క్లూస్ టీంకి సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలంలో ఉన్న వెలి ముద్రలుసేకరించారు.షాపు యజమానిని ఈ విషయం పై అడగగా దాదాపు రెండు నుంచి మూడు లక్షల విలువగల మందుసుదొంగలుఎత్తుకెళ్ళి నట్లు తెలిపారు.ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.



### భారత విప్లవ పంథా నిర్మాతలు అమరులు
## కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డిల సంస్మరణసభ

**జైనూర్ జులై26 సూర్య మేజర్ న్యూస్**

భారత విప్లవ పంధ నిర్మాతలు అమరులు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డిల సంస్మరణ సభ ఉట్నూర్ మండలంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నేతావత్ రాందాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటాద్రిలు పాల్గొని మాట్లాడుతూ దేవులపల్లి వెంకటేశ్వరరావు బండమీది చందుపట్ల గ్రామంలో జన్మించి విద్యార్థి దశనుండే



అభ్యుదయభావాలు ఆకట్టు కోవడంతో కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై సభ్యత్వం తీసుకున్నారు.బెనారస్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివి వందేమాతరం ఉద్యమంలో పాల్గొని విప్లవానికి నాంది పలికి భారతదేశంలో ప్రజా ఉద్యమాల ద్వారా మాత్రమే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయని, భూస్వామ్య విధానం రద్దు దున్నేవానికి భూమి సాధించడం కోసం వ్యవసాయక విప్లవం ద్వారానే ఉద్యమాలు నిర్మించాలని భారత విప్లవోద్యమ నిర్మాతలు కామ్రేడ్స్ డి.వి,టి.ఎన్‌లు చూపిన జనతా ప్రజాతంత్ర విప్లవ బాటలో విప్లవోద్యమాన్ని నిర్మిస్తున్నాము.ఈ ప్రజా యుద్ధ పంథాలో ప్రజలందరూ పాల్గొని భారత విప్లవం కోసం కృషి చేయాలి అని అన్నారు.దానితో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్ మాట్లాడుతూ దేశంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని బారత పాలకవర్గాలు 76 సంవత్సరాలు నుండి భూమి సమస్యలపై పోరాడుతున్న సంఘ ప్రజలను అణచివేస్తున్నారని ప్రభుత్వ పాశిక నిర్బంధానికి ఎదురు నిలబడి సంఘ నాయకత్వాన పొడు భూములను,గిరిజన యాక్ట్ భూములను ప్రభుత్వం భూములను ఇతర భూములను గిరిజన, గిరిజనేతర పేదలు అందరిని ఐక్యతతో విప్లవోద్యమంగా ప్రజలను ముందుకు కదిలించడమే భారత విప్లవ రథసారదులు కామ్రేడ్ డి వి,టి.యన్ లకు మనమందిస్తున్న అసలైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం కొమురంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కుటి కెలా శంకర్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దారెంగుల ఎల్లయ్య. ఉపాధ్యక్షులు నరసయ్య . సిడం ధర్ము. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ ఓ పి డి ఆర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంబాల మహేందర్. ప్రజా సంఘాల జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బానోత్ రామారావు లంబాడ జె ఏ సి జిల్లా అధ్యక్షులు బానోత్ జగన్ ప్రజలు పాల్గొన్నారు.

## అమర జవాన్ల జ్ఞాపకార్థం మొక్కలు నాటిన మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్

**లోకేశ్వరం,జులై 26,సూర్య మేజర్ న్యూస్**

కార్గిల్ యుద్ధం 25 వ వార్షికోత్సవం సందర్భంగా అమరులైన(జవాన్ల)యుద్ధ వీరుల జ్ఞాపకార్థం వారికి నివాళులు అర్పిస్తూ మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం.ఆంజనేయులు ఆధ్వర్యంలో లోకేశ్వరం మండలం దర్మోర గ్రామంలో 25 మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో దిలీప్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాల్వల మరమ్మత్తులు నిర్వహించాలి



**తిర్యాని ,26జులై,సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీమ్ జిల్లా తిర్యాని మండలంలోని చెలిమెలవాగు ప్రాజెక్ట్ కుడి కాలువ గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గండిపడి నీరంతా వృధాగా వెళ్లి వాగుల్లో, కలుస్తుంది. దీంతో అటుగా వ్యవసాయం చేసే గంగాపూరు, గంభీరావుపేట్, కన్నే పేల్లి, గోయగం గ్రామపంచాయతీల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు ఖరీఫ్ కాలం అవడంతో పంటలు వేసుకోవడానికి కాలువల గండితో, వెనుక ముందు ఆలోచిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి,చెలిమెలవాగు ప్రాజెక్ట్ కుడి కాలువ మరమ్మత్తులు నిర్వహించి రైతులకు నిరు అందేలా చర్యలు చేపట్టాలని రైతుల కోరుతున్నారు.

## వర్షా కాలంలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని మన ఇంటి పరిసరాల్లో వ్యాధులు ప్రబలకుండా నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని కౌన్సిలర్ నాయిని స్రవంతి సంతోష్ అన్నారు. ప్రతి మంగళవారం , శు క్రవారం విధిగా మన ఇంట్లో ఉన్నటువంటి పూల కుండీలు, కూలర్లు, నీటి తొట్టెల్లో దోమలు వాటి లార్వాని వదిలి వాటి నివాసయోగం ఏర్పరచుకుని, మలేరియా డెంగ్యూ సీజనల్ వ్యాధులు ఇలా అనేక రకాలుగా వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున వీటన్నిటిని శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు గంధ్యాల చంద్రాణి, వార్డ్ ఆఫీసర్ శ్రీనివాస్,ఆర్ పి రాజలింగం,ఆశా కార్యకర్త భారతి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు సహాయం

**జైనూర్ జులై26 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండలం నాగలకొండ గ్రామంలో గత మూడు రోజులుగా కురుస్తున్న ఈదురుగాలులతో కూడిన వర్షాలకు కుర్సెంగ సితార అనే రిటైర్డ్ గిరిజన రైతు దుండిరావు ఇల్లు కోల్పోయాడు. ఇంత నిరుపేద కుటుంబంలో పుట్టిన దంపతులు గాలి వానలకు కొట్టుకుపోవడం చాలా బాధాకరం. వర్షాకాలానికి మా బట్టలు, బట్టలు ఊడిపోవడం చాలా బాధాకరం, శుక్రవారం మన నార్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుమారి సింధు, కుర్సాయెంగ్ సీతారాం భీంబాయి, నా ఇళ్ళు, నిన్న వర్షాల వల్ల ఆకలితో, నా ఇల్లు కొట్టుకుపోయింది, కుమారి సింధు పంపిణీ చేసిన నిత్యావసర వస్తువులతో, నా హృదయం నిండిపోయింది, నార్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్గం అభిమానులు, కార్యకర్తలు, గిరిజన మేధావులు, మోతీ రామ్, కుర్సంగ నగేష్, మాడావి భీంరావు, పెందూరు బిలాజీ, విర్లె విఠ్ఠల్ ఆత్రం రాము, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం 27 జులై 2024

## ట్రాన్స్ జెండర్ లకు ఆర్థిక పునరావాస పథకం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 జూలై సూర్య మేజర్ న్యూస్**

ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం ఆర్థిక పునరావాస పథకం అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ తో కలిసి ఇద్దరు ట్రాన్స్ జెండర్లకు 2022-23 సంవత్సర ఆర్థిక పునరావాస పథకం క్రింద చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం అర్హత గల వారికి గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక పునరావాస పథకం కింద జిల్లాలోని ఇద్దరు ట్రాన్స్ జెండర్ లకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున చెక్కులు అందించడం జరిగిందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి రవి కుమార్, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి మడావి గంగారాం**

**మంచిర్యాల,జులై26, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి మడావి గంగారాం అన్నారు. శుక్రవారం జిల్లాలోని పోస్ట్మెట్రిక్ బాలికల వసతిగృహంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖలోని 4వ తరగతి (కుక్, కమాటి) ఉద్యోగులకు "ఆహారభద్రత - పరిశుభ్రత" అంశంపై ఏర్పాటు చేసిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమానికి ఎ.టి.డి.ఓ. చిరంజీవితో కలిసి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వర్షాకాలం కావడంతో ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, తాజా కూరగాయలతో వంట చేసి సకాలంలో మెను ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు వసతిగృహం పరిసరాలు, గదులు, మూత్రశాలలు శుభ్రంగా ఉంచుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వసతిగృహ ఆవరణ, పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు బ్లీచింగ్ పౌడర్, ఆయిల్బాల్స్ పిచికారీ చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ పర్యవేక్షకులు, వివిధ వసతి గృహాల కుక్లు, కమాటీలు పాల్గొన్నారు.

## ఇచ్చోడ మాజీ ఎంపిటిసి ఆకస్మిక మరణం

**ఇచ్చోడ, జులై 26 సూర్య మేజర్ న్యూస్ :**

ఇచ్చోడకు చెందిన మాజీ ఎంపీటీసీ కళ్లెం దయాకర్ శుక్రవారం ఉదయం గుండెపోటుతో కన్ను మోయడం జరిగింది. కాగా ఆయన మృతికి పలువురు నాయకులు కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు. హాయ్ అన్న మృతితో ఇటు కుటుంబం అటు మండల కేంద్రంలో విషాదం ఛాయలు అములుకున్నాయి.



## బదిలీపై వెళ్లిన సిబ్బందికి ఘనంగా సన్మానం

**సిర్పూర్ (టి)జులై 26, సూర్య మేజర్ న్యూస్ :**



మండల ప్రజా పరిషత్తు కార్యాలయము సిర్పూర్ టి నందు పనిచేస్తూ బదిలీ అయిన సిబ్బందికి గురువారం ఘనంగా సన్మానించారు. వీణ,సూపరిండెంట్, మంచిర్యాల జిల్లా నెన్నల మండలం,టి కృష్ణా మూర్తి,%+తీ%.1 పంచాయతీ కార్యదర్శి మంచిర్యాల జిల్లా భీమార0 మండలం,రాజ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ కౌటాల మండలము.డి ,కిషన్, ఆఫీస్ సుబార్డిన్ కాగాజ్ నగర్ మండలమునకు బదిలీ జరిగి నందున వీరి సేవలు స్మరించుకుంటూ, ఎంపీడీవో కార్యాలయములో సన్మా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## భైంసాలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**భైంసా,జూలై 26,సూర్య మేజర్ న్యూస్**



జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర,జిల్లా నాయకుల ఆదేశాల మేరకు 500 రూపాయలతో 5 లక్షల భీమా వర్తించేలా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నామని జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు తెలిపారు. 500 రూపాయలతో 5 లక్షల భీమాతో కుటుంబాలకు భరోసా కల్పించే ఏకైక పార్టీ జనసేన అని గుర్తుచేస్తూ పవన్ కళ్యాణ్ అభిమానులు,పార్టీ శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరు తప్పకుండా సభ్యత్వం చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు,విశాల్,ఆకాశ్,కిరణ్ లు పాల్గొన్నారు.

## యాభై పడకల ఆసుపత్రిని
# ఏర్పాటు చేయాలనీ వినతి

**శ్రీరాంపూర్, జులై 26, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా ఆధ్వర్యంలో ఏరియా పర్యటనకు వచ్చిన సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ సుజాతను ఏఐటీయుసి నాయకులు శాలువతో సత్కరించారు . ఈ సందర్భంగా ఏరియా లో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ఆమెకు వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం బాజీ సైదా మాట్లాడుతూ సింగరేణి సంస్థలో శ్రీరాంపూర్ అతిపెద్ద ఏరియా అని దాదాపు 9,000 మంది పైచిలుకు కార్మికులు ఇక్కడ పనిచేస్తున్నారని ఇంత పెద్ద ఏరియాలో కేవలం డిస్పెన్సరీలు మాత్రమే ఉన్నాయన్నారు. హైదరాబాదులో జరిగిన సేఫ్టీ త్రైపాక్షిక సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కూడా శ్రీరాంపూర్ ఏరియాలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లారని యాజమాన్యం వెంటనే 50 పడకల ఆసుపత్రిని శ్రీరాంపూర్ డివిజన్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శి విజయలక్ష్మి, నవీన్ రెడ్డి, రమణ, తిరుపతి, గణేష్, మల్లేష్, శ్రీనివాస్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద బీమాతో కుటుంబానికి ఆసరా

**- ఎస్బిఐ రీజినల్ మేనేజర్ గుప్తా**



**సిర్పూర్ (టి) ,జులై 26, సూర్య మేజర్ న్యూస్:**

ఎస్బిఐ బ్యాంకుల్లో వెయ్యి రూపాయల ప్రమాద బీమా చేసుకుంటే, జరగరాని సంఘటన జరిగినప్పుడు ఆ కుటుంబానికి ఆసరాగా ఎస్బిఐ బ్యాంక్ ప్రమాద భీమా పథకం ఉపయోగపడుతుందని రీజినల్ మేనేజర్ గుప్తా అన్నారు గురువారం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో వెయ్యి రూపాయలు ప్రమాద భీమా చేసుకోన్న దాగం భీమయ్య ట్రైన్ ఆక్సిడెంట్లో మృతి చెందాడు. ఈ మేరకు ఎస్బిఐ బ్యాంక్ రీజినల్ మేనేజర్ బాధితుని కుమారుడు దాగం ప్రశాంత్ కు 20 లక్షల రూపాయల చెక్కును అందజేశాడు. ప్రమాద బీమా ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్ నూతన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

### రాజర్షి సాహు మహారాజ్ స్ఫూర్తితో
# రిజర్వేషన్లను అమలు చేయాలి

**-బీసీ హక్కుల పరిరక్షణ సమితి నేత సుంకేట పోశెట్టీ**



**భైంసా,జులై 26, సూర్య మేజర్ న్యూస్:**

శతాబ్దాల క్రితమే 50శాతం రిజర్వేషన్లను అమలు చేసిన మహనీయులు రాజర్షి సాహు మహారాజ్ అని తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి కొనియాడారు. శుక్రవారం భైంసా పట్టణంలోని తన నివాసంలొ ఛత్రపతి సాహు మహారాజ్ య్నొక్క చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1894వ సంవత్సరంలో మహారాష్ట్రలోని కొల్హాపూర్ రాజైన ఛత్రపతి సాహు మహారాజ్ ఆనాడే బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ప్రధానంగా బీసీల కోసం 50శాతం రిజర్వేషన్లను అమలు చేసిన మహనీయుడు అని కొనియాడారు. కావున నేటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సాహు మహారాజ్ య్నొక్క పరిపాలనను స్ఫూర్తిగా తీసుకుని బహుజనులందరికి జనాభా దామాషా ప్రకారం సకల సామజిక రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లను అమలు జరిపి,చట్టసభలలో ఈ విధానాన్ని అమలు చేస్తే బీసీలు దేశ వ్యాప్తంగా అభివృద్ధికి నోచుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయినాథ్, శ్రీనివాస్,నారాయణ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మొదటి పేజీ తరువాయి...



అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులలో పాఠశాలల కమిటీ సభ్యులు, మండల సమాఖ్య ప్రతినిధులు, వి.ఓ.లు చురుగ్గా పని చేశారని, వారిని మరింత ప్రోత్సహిస్తూ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. త్రాగునీటి వాటర్ ట్యాంకులు, పాఠశాలలలో త్రాగునీటికి ఉపయోగించే ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచి నీటిని క్లోరినేషన్ చేసే విధంగా చూడాలని తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి సౌకర్యాల నిర్వహణను పర్యవేక్షించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో విద్యుత్, త్రాగునీరు, కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పిల్లల హాజరు శాతం పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకుంటూ అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ వర్షపు నీటి నిల్వలు లేకుండా తొలగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, నర్సరీలలో వెదురు, యూకలిప్టస్ మొక్కలను పెంచాలని, ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడంతో పాటు మొక్కలు నాటడం, సంరక్షణపై రిజిష్టర్‌ను నిర్వహించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ పరిధిలో పరిష్కారం కాని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, వర్షాకాలం అయినందున వ్యాధుల నియంత్రణకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఫర్టిలైజర్ షాపులను సందర్శిస్తూ స్టాక్ నిల్వలు, రిజిస్టర్లు, విక్రయాలను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం మండలాల వారిగా అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

### ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తిని

## కాపాడిన కానిస్టేబుల్ చందు

**భైంసా,జూలై 26,సూర్య మేజర్ న్యూస్**

సయ్యద్ ముజీబ్ అను వ్యక్తి యొక్క భార్య తన సొంత ఊరు అయిన భైంసాకు వచ్చింది.శుక్రవారం ఆమె కోసం వచ్చిన సయ్యద్ ముజీబ్ తన యొక్క కుటుంబ కలహాల వలన జీవితంపై విరక్తి చెంది గడ్డెన్న వాగుకు చనిపోవడానికి వెళ్ళినాడు.అతను చనిపోవడానికి వెళ్తున్నాడని 100 నంబర్ కు డయల్ చేయడంతో పోలీస్ స్టేషన్లో ఉన్న బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ చందు వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్తున్న సయ్యద్ ముజీబ్ ను కాపాడటం జరిగింది.ఈ సందర్భంగా ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తిని కాపాడిన కానిస్టేబుల్ చందును నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల,భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్,భైంసా ఎస్ హెచ్ ఓ రాజారెడ్డి అభినందించారు.



### గంజాయి అమ్ముతున్న యువకులను అరెస్టు చేసిన బెల్లంపల్లి పోలీసులు

**బెల్లంపల్లి టౌన్, జులై 26 సూర్య మేజర్ న్యూస్**

గత కొంత కాలంగా చెడుఅలవాట్లకు, జల్సాలకి అలవాటు పడిన యువకులు అదే క్రమములో గంజాయి త్రాగడానికి డబ్బు కోసం గంజాయి అమ్మితే వచ్చే లాభం తో మళ్ళీ, మళ్లీ గంజాయి కొనుక్కోవచ్చని, గత సంవత్సరం నుండి వారు ముగ్గురు కలిసి మహారాష్ట్రలోని బల్లర్ష, చంద్రపూర్ రైల్వే స్టేషన్‌లలో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర గంజాయి కొనుక్కువచ్చి బెల్లంపల్లి లో నివాసం ఉండే గంజాయి అవసరం ఉన్న వారికి ఎక్కువ రేటుకు అమ్ముతూ సులువుగా అక్రమ మార్గములో డబ్బులు సంపాదిస్తున్నారు. అదే విధంగా గత 15 రోజుల క్రితం బండి సూర్య తేజ, బాబు క్యాంపు బస్తి, బెల్లంపల్లి మరియు అతని స్నేహితులైన బెల్లంపల్లికి చెందినా ఇద్దరు మైనర్ బాలురు కలిసి మహారాష్ట్రలోని బల్లర్ష నందు గుర్తుతెలియని వ్యక్తి వద్ద గంజాయి కిలో 500 గ్రాముల రూపాయలు 7,500/- లకు కొని అట్టి గంజాయిని బెలంపల్లిలోని గంజాయి త్రాగే వారికి ఎక్కువ రేటుకు అందదా 300 గ్రాములు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసినారు.మిగతా 200 గ్రాముల గంజాయిని 25.నాడు మధ్యాహ్నం 3.00 గంటల ప్రాంతంలో కన్నాలబస్తి లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ దగ్గర అమ్మడం కోసం ముగ్గురు కలిసి ఉండగా అదే సమయములో పోలీస్ వారికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు అక్కడకు వెళ్ళగా వారు పోలీస్ వారి వాహనాన్ని చూసి పారిపోవుటకు ప్రయత్నించగ పోలీస్ వారు ని పట్టుకున్నారు. తదుపరి పోలీస్ వారు అట్టి గంజాయిని, వారి మొబైల్ ఫోన్స్ స్వాధిన పరచుకొని అట్టి ముగ్గురిని అరెస్ట్ చేసినారు. ఇందుమూలంగా బెల్లంపల్లి సబ్ డివిజన్ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని అమ్మిన, కొన్న సేవించిన మరియు రవాణా చేసిన వారి పైన కఠినమైన చర్యలు తీసుకొని, వారిని జైలుకు పంపడం జరుగుతుంది మరియు వారి పైన షీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మరియు పీ.యస్. బెల్లంపల్లి 1 టౌన్ ఎస్ హెచ్ ఓ దేవయ్య హెచ్చరించారు.

### డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో మంచి వ్యవసాయ పద్ధతులపై అవగాహన



**నిర్మల్ ప్రతినిధి జులై 26, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలంలోని ఎల్లారెడ్డిపేట్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో డ్రీమ్ సొసైటి కో ఆర్డినేటర్ చిన్నయ్య మాట్లాడుతూ ఈ ఫైరో బ్యాక్టో లిక్విడ్ పసుపు పంటలో మొక్కల మూలాలతో సహజీవన సంబంధాన్ని ఏర్పరుస్తుంది, ఇది మొక్క యొక్క వేరు వ్యవస్థను విస్తరించేలా చేస్తుందని మంచి వేరు వ్యవస్థను ఏర్పరిచి పోషకాలు మరియు నీటిని గ్రహించి మొక్క సామర్థ్యాన్ని బాగా విస్తరించి సూక్ష్మ జీవులను పెంచుతుందని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో డ్రీమ్ సొసైటి కో ఆర్డినేటర్ చిన్నయ్య, గ్రామ అభివృద్ధి ఫోరమ్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

### రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులకు ఘన సన్మానం

**నిర్మల్ జులై 26, సూర్య మేజర్ న్యూస్**

దేశ రక్షణలో ఆర్మీ ఉద్యోగుల పాత్ర కీలకమని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అర్జున్ అన్నారు. బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో కార్గిల్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ శుక్రవారం నిర్మల్ పట్టణంలో విశ్రాంత ఆర్మీ ఉద్యోగులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భరత్, శ్రావణ్, విజయ్, సోను నాయక్, కార్తీక్, సాయి, రాహుల్,దివాకర్, సతీశ్, పరమేశ్వర్ పాల్గొన్నారు.



## విద్యా రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

**- నిర్మల్ జిల్లా ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ కైలాష్**



**నిర్మల్ జూలై 26, సూర్య మేజర్ న్యూస్**

విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది నిన్న జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వంమేనని ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా కన్వీనర్ కైలాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక నిర్మల్ జిల్లా లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3% నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్త శుద్ది ఉందని తెలిసిందన్నారు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో డొల్లతనం కనిపిస్తుంది అన్నారు కనీసం విద్యారంగానికి కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ను కూడా విద్యారంగానికి కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15% నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కంటే తక్కువ కేటాయించడం దారుణం అని అన్నారు.యూనివర్సిటీలు అభివృద్ధి కోసం 1000 కోట్లు, పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ గురించి ప్రస్తావన లేదని ఆయన విమర్శించారు. ఇంటిగ్రేటెడ్ గురుకులాలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు ,విద్యా దారిద్ర్యానికి దారి తీస్తాయని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ప్రవీణ్ , వినోద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### బీసీ గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించండి

**నిర్మల్ జూలై 26, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలో ఉన్న బీసీ గురుకులలకు ఒక్కొక్క వాటికి 5 ఎకరాల భూమిలో ఒక్కొక వాటికి 25 కోట్లతో శాశ్వత భవనాలు నిర్మించండి.అరకొర వసతుల మధ్య విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,గత ప్రభుత్వ కు చాలా సార్లు విజ్ఞప్తి చేసాము.బీసీ గురుకులలు మరియు బీసీ వసతి గృహాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క జిల్లాలో ఉన్న నిర్మల్,ముధోల్,ఖానాపూర్ ఎమ్మెల్యేలు ఏలేటి.మహేశ్వర్ రెడ్డి.పవార్ రామారావు పటేల్.వేడమ.బొజ్జు పటేల్ జిల్లా ఎమ్మెల్సీ దండే. విఠల్ ప్రత్యేక చొరవ తీసుకోవాలి,లేకుంటే సెప్టెంబర్ 3 వ తేదీన 3 వేల

**మంది విద్యార్థులతో నిర్మల్‌లో భారీ దీక్ష చేపడుతా**

**బీసీ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షుడు ఎంబడి. చంద్రశేఖర్**



నిర్మల్ జిల్లాలో ఉన్న బీసీ గురుకులాలకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క వాటికి 5 ఎకరాల స్థలంలో మళ్ళీ ఒక్కొక వాటికి 25 కోట్ల రూపాయలతో శాశ్వత భవనాలు నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘము నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎంబడి.చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో ఉన్న బీసీ గురుకులాలకు గాని బీసీ వసతి గృహాలకు గాని ఒక్కదానికి కూడా శాశ్వత భవనం లేదని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు గత ప్రభుత్వానికి కూడా చాలా సార్లు విజ్ఞప్తి చెయ్యడం జరిగిందని ఆయన అన్నారు.వీటి నిర్మాణానికి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మరియు నిర్మల్,ముధోల్,ఖానాపూర్ ఎమ్మెల్యేలు ఏలేటి.మహేశ్వర్ రెడ్డి.పవార్ రామారావు పటేల్,వేడమ.బొజ్జు పటేల్, జిల్లా ఎమ్మెల్సీ దండే.విఠల్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు లేని పక్షంలో సెప్టెంబర్ 3 వ తేదీన 3 వేల మంది విద్యార్థులతో భారీ దీక్ష చేపడుతా అని హెచ్చరించారు.

### మనస్వితి జన్మదినం సందర్భంగా
## పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**మందమర్రి టౌన్, జులై 26, సూర్య మేజర్ న్యూస్.**

తన కూతురి జన్మదినం సందర్భంగా పేద విద్యార్థులకు విద్యాపరమైన సహాయ సహకారాలు అందించాలనే మంచి సంకల్పంతో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వారిని సంప్రదించగా వారి ఆధ్వర్యంలో 180 మంది పేద విద్యార్థులకు 1000 నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. మందమర్రి పట్టణానికి చెందిన పశు నూటి రాంచందర్, మనీషా ల కుమార్తె పశునూటి మనస్వితి జన్మదినం సందర్భంగా శుక్రవారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ఏరియా, ఎర్రగుంటపల్లి, మేదర్ బస్తీలలోని ప్రభుత్వ పాఠశాలలో 180 మంది విద్యార్థులకు సుమారు 1000 నోట్ పుస్తకాలను పంపిణీ చేయగా విద్యార్థులందరూ ప్రేమతో మనస్మిత కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ మీ వివాహ రోజు వేడుకలు, జన్మదిన రోజున పేదలకు ఏమైనా అందజేయాలని అనిపిస్తే, ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీని సంప్రదించినట్లయితే మీ వంతుగా పేద ప్రజలకు సహాయం చేస్తామని తెలిపారు. ఎంతోమంది పేదవాళ్లు చదువుకోవాలని కోరిక ఉన్నప్పటికి వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా చదవలేక పోతున్నారని, అలాంటి పేద విద్యార్థులకు సహాయం చేయడమే సొసైటీ లక్ష్యమని అన్నారు. కుమార్తె జన్మదినం సందర్భంగా పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించే మహత్తర కార్యక్రమం నిర్వహించేందుకు ముందుకు వచ్చి, సహకరించిన పశునుటి రాంచందర్, మనీషా దంపతులకు వారి కుమార్తె మనస్వితకు,వారి కుటుంబ సభ్యులందరికీ సొసైటి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, పట్టణ అధ్యక్షుడు నందిపట రాజు, సభ్యులు ఎండి జావిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దారి మైసమ్మకు బోనాలు

**మందమర్రి టౌన్, జులై 26, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలో నూతనంగా నిర్మించిన రైల్వే ఫ్లై ఓవర్ వంతెనకు ఆనుకుని ప్రారంభం వద్ద నూతనంగా నిర్మించిన దారి మైసమ్మ అమ్మవారికి శుక్రవారం బోనాల పండుగ ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. దారి మైసమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు దంపతులు పాల్గొని బోనం ఎత్తుకొని, డప్పు చప్పుల నడుమ బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. అలాగే పట్టణానికి చెందిన సోత్కు సుదర్శన్, నోముల ఉపేందర్ గౌడ్, రాం వేణు, తిరుపతి రెడ్డి తదితర నాయకులు పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు బాగా కురిసి పంటలు పండి పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. నూతన ఫ్లైఓవర్ వంతెన నిర్మాణ ప్రారంభం నుండి అనేక ప్రమాదాలు జరిగాయని, ఇక ముందు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అందరిని దారి మైసమ్మ తల్లి చల్లగా చూడాలని వేడుకున్నారు. గుడి నిర్మాణానికి ముందుకు వచ్చిన శాంతినగర్, రాజన్నల కాలనీ, రామన్ కాలనీ ల వాసులందరిని పట్టణ ప్రజలు అభినందించారు. బోనాల పండుగ సందర్భంగా దారి మైసమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గాదె రాములు, జక్కుల శంకర్, చిన్నమొగిలి మల్లేష్, మంగలి రాజయ్య, యాక్స్ టైలర్ సత్యనారాయణ, కొక్కుల సారంగపాణి, గాదె రవి, టేల కృష్ణ, మంగలి రాజన్న, బోల్ల వెంకటేష్, రెండ్ల యాదగిరి, కస్తూరి రవి, బోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## అవినీతికి ఆస్కారం లేకుండా క్వార్టర్ల కౌన్సిలింగు

**మందమర్రి టౌన్, జులై 26, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో పని చేస్తున్న ఉద్యోగులకు నివాస క్వార్టర్ల కేటాయింపులో అక్రమాలకు, అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించినట్లు సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తెలిపారు. శుక్రవారం మందమర్రి ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలోని సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు క్వార్టర్ ల కేటాయింపు కొరకు ఖాళీగా ఉన్న 79 క్వార్టర్ లను ప్రకటించగా, 74 మంది ఉద్యోగులు



దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి, సీనియార్టీ ప్రకారం 26 మంది ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, ఐఈడి డిజిఎం రాజన్న, డివై పిఎం మైత్రేయ బంధు, ఏరియా పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు, సిబ్బంది, ఎస్ అండ్ పిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు అధిక నిధులు కేటాయించడం పట్ల ఖానాపూర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకుల హర్షం



**ఖానాపూర్ రూరల్, జూలై 26 ,సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ శుక్రవారం పట్టణ కేంద్రంలో మైనార్టీ నాయకులు మాట్లాడుతూ నిన్న మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి రాష్ట బడ్జెట్ లో 2024,2025 సంవత్సరాని కి 3003 కొట్లు కేటాయించి పెద్దపీట వేయడం చాలా సంతోషకరం అని, ఉమ్మడి రాష్ట్రంలో కూడ ఇంత మొత్తంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ఇవ్వలేదని గత టీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ లకు 2014 నుండి 2023 సంవత్సరం లొ 2050 కోట్లు ఒకసారి 2200 కోట్లు కేటాయించింది కానీ మొత్తంగా 500 కొట్లు కూడ ఖర్చుపెట్టలేదన్నారు.మా కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సంక్షేమానికి ఇంత పెద్దపీట వేయడం తెలంగాణ ముస్లిం మైనారిటీలకు శుభవార్త అని బడ్జెట్ కేటాయింపులొ అధిక నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క ఖానాపూర్ శాసన సభ్యులు వేద్మ బొజ్జు పటేల్ ఖానాపూర్ మైనారిటీ నాయకుల తరపున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా,కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు సలీం ఖాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ నాయకులు అసిఫ్ అలీ,మైనారిటీ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐగా మహేందర్ బాధ్యతల స్వీకరణ

**బెల్లంపల్లి టౌన్ జూలై 26 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ఇక్కడ పనిచేసిన ఎస్ ఐ, రమేష్ బదిలీలో భాగంగా రామగుండంకు బదిలీ అయ్యారు.అదేస్థానంలో బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐగా మహేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు పూల బొకేతో ఘనంగా స్వాగత పలికారు. ఎస్ఐ మాట్లాడుతూ. శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని, ప్రజలు సహకరించాలని కోరారు.




## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని పలు సమస్యలపై కమిషనర్ కు వినతిపత్రం

**రామకృష్ణాపూర్, జులై 26, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో వర్షాకాలం సీజన్ వల్ల వచ్చే సమస్యలపై రామకృష్ణాపూర్ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్. 11వ వార్డు కౌన్సిలర్ గడ్డం సంపత్ ఆధ్వర్యంలో క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్ మురళీకృష్ణకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది,క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో సమస్యలైన భగీరథ మంచినీరు పైపులు ఎక్కడైతే లీకేజీ ఉన్నాయో అక్కడ మరమ్మత్తులు చేసి మురికి నీరు రాకుండా ప్రజలకు త్రాగనీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలి అని, అదేవిధంగా మురికి



కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయిన దాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసి వర్షం నీరు నిలువ లేకుండా నీరు వెళ్లిపోయే విధంగా చర్యలు చేపట్టాలి అని, వర్షాకాలం వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో వాటి వల్ల ప్రజలకు డెంగ్యూ టైఫాడు మలేరియా మొదలగు విష జ్వరాలు బారిన పడకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్, దోమల పిచికారి చేపట్టే చర్యలు తీసుకోవాలి అని,మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల భారి నుండి చిన్న పిల్లలను కాపాడే చర్యలు చేపట్టాలి అని,మున్సిపాలిటీలోని ప్రధాన కూడలిలో ఆవులు ఎడ్లు గేదలు గుంపులుగా ఉండకుండా చర్యలు చేపట్టి వాటి కొమ్ములకు రేడియం లేదా మెరిసే పెయింట్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు మాసు సత్యనారాయణ. కట్ట ఈశ్వర చారి. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు వైద్య శ్రీనివాస్. ముద్దసాని శ్రీనివాస్. బిజెపి పట్టణ కార్యదర్శి ఓరుగంటి సాయికృష్ణ. బిజెపి కార్యవర్గ సభ్యులు జి రెడ్డి కలదర్ రెడ్డి. బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంతోష్ రామ్ నాయక్. బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి బద్రి సతీష్. బిజెపి నాయకులు ఆడెపు చంద్రమోహన్ .కొండ రాజబాబు. హనుమండ్ల సత్యం. తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల సమస్యలపై జిఎం దృష్టిసాదించాలి

**రామకృష్ణాపూర్, జులై 25, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ లోని సిహెచ్ లో పనిచేస్తున్న రైల్వే సైడ్ కాంట్రాక్టు కార్మికులకు నెలచివరికి వచ్చిన,ఇప్పటివరకు వేతనాలు రాకపోవడంతో ఆర్థికంగా కుటుంబాన్ని పోషించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు.నెల అంత కష్టపడి పనిచేసిన కార్మికులకు సమయానికి వేతనాలు ఇవ్వడంలో కాంట్రాక్టర్లు, వేతనాలు ఇప్పించడంలో సింగరేణి అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రతినెల ఇదే తంతు కొనసాగుతుంది. కాంట్రాక్టర్లు ఏమో బిల్లులు కావడం లేదు అంటూ సాకు చెప్పడం, అధికారులేమో ఫండ్ లేదనే పేరుతో బిల్లులుచేయకపోవడం మొత్తంగా వీరి నిర్లక్ష్యానికి కాంట్రాక్టు కార్మికులు ప్రతినెల వేతనాలు ఎప్పుడు పడతాయో అని కడ్లు కాయలు కాసేలా చూడడం కార్మికుల వంతు అవుతుంది. ప్రతినెల ఏడవ తేదీన వేతనాలు ఇవ్వాలని సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ ఇచ్చిన దానిని అమలు చేయించడంలో అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారు. ఏడవ తేదీన వేతనాలు ఇవ్వని కాంట్రాక్టర్ల పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అధికారులు సమాధానం చెప్పాలని కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా ప్రశ్నిస్తున్నాం. మందమర్రి డివిజన్లో దాదాపుగా మెజార్టీ కార్మికులకు ఏడవ తేదీన వేతనాలు పడడం లేదు. దీనిపైన ఏరియా జిఎం దృష్టి పెట్టాలని కోరుకుంటున్నాం.వెంటనే కార్మికులకు వేతనాలు పడే విధంగా చర్యలు తీసుకొని, వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టే కాంట్రాక్టర్ల పైన తగిన చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో పెద్ద లచ్చన్న,సిహెచ్ కొమురయ్య,కె లక్ష్మయ్య,మల్లయ్య,లచ్చన్న, వెంకటేష్,మల్లేష్,బానయ్య,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

